క్లుప్తంగా...

అల్వాల్ డీసీని కలిసిన న్యూవెంకటేశ్వర కాలనీ వాసులు



అల్వాల్: అల్వాల్ సర్కిల్ ఉపకమిషనర్‌గా ఇటీవల ఉద్యో బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డిని న్యూవెంకటేశ్వర కాలనీ ప్లాట్ ఓనర్ అసోషియేషన్ ప్రతినిధులు బుధవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయనకు కోరారు. జి.సంతోష్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌కు చెందిన బాజీరాల భార్గవ్‌రామ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో ఇంటి పరిస్థితి దయనీయంగా మారింది. చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించి వారి కుటుంబానికి రూ.లక్ష మంజూరు చేయించారు. చెక్‌ను బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. కొండల్‌రెడ్డి, జగన్, రామానుజన్, హనీఫ్, గౌస్ తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు వేయాలంటూ కమిషనర్‌కు వినతి

బోడుప్పల్: బోడుప్పల్ 20వ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ రోడ్డు నంబర్–7లో రోడ్డు వేయాలని కోరుతూ బుధవారం సీపీఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రెండు సంవత్సరాల క్రితం రోడ్డు మధ్యలో తవ్వి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టారు. అప్పటి నుంచి రోడ్డు వేయకపోవడంతో ప్రజలు రాకపోకలు సాగించడం ఇబ్బందిగా మారింది. పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వినతి పత్రంలో కోరారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



వెంకట్రావుపేటలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: అల్వాల్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ డివిజన్‌లోని వెంకట్రావుపేటలో జలమండలి అధికారి శేఖర్, డీఈ ప్రశాంతితో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న మురుగు నీరు, ప్యాచ్‌వర్క్, పారిశుద్ధ్య నిర్వాహణ తదితర అంశాలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

బ్యానర్లు, ఫ్లెక్సీలతో ప్రమాదం

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఆదివారం జరగనున్న బోనాల ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలతో ప్రమాదం పొంచి ఉందని 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లో ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారులన్నీ గుంతలమయంగా ఉన్నాయని వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధాన రహదారుల వెంట, రోడ్డు డివైడర్ మధ్యలో ఉన్న కరెంట్ స్తంబాలకు బ్యానర్లు, ఫ్లెక్సీలు కట్టారని, గాలి వానలకు విరిగి పడి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించాలని ఆయన కమిషనర్‌ను కోరారు.

ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనంపై హర్షం

కాప్రా: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో బుధవారం కుషాయిగూడ ఆర్టీసీ డిపో ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచారు. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్లు ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, బేతాళ బాలరాజు, కుషాయిగూడ డిపో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

15 మండలాలు.. 14 బృందాలు

- కొనసాగుతున్న జీఓ 59 దరఖాస్తుల పరిశీలన
- జీఓ 59 కింద వచ్చిన దరఖాస్తులు 15,200, పూర్తయినవి 9,102
- కలెక్టర్ అమయ్‌కుమార్ చొరవతో ఏడు రోజుల్లో పూర్తికి చర్యలు
- జీఓ 59 తర్వాతే.. జీఓ 58 దరఖాస్తుల పరిశీలన మరూ..

సాక్షి, మేడ్చల్ జిల్లా: సర్కారు ఆక్రమిత నివాస స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించిన జీఓ 58, 59 కింద రెండో విడతలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం కొనసాగుతోంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో జీవో 59 కింద 15,200 దరఖాస్తులు రాగా, జీఓ 58 కింద 26,092 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో జీఓ 59 కింద వచ్చిన 15,200 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో 41 బృందాలు విచారణ నిర్వహిస్తున్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు 9,102 దరఖాస్తుల పరిశీలన పూర్తి కాగా, జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో మిగిలిన దరఖాస్తులను వారం రోజుల్లో పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. విచారణ బృందాలకు వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ఇన్‌చార్జిగా వ్యవహరించేలా కలెక్టర్ అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారు. జీఓ 59 దరఖాస్తుల పరిశీలన పూర్తయిన తర్వాతే జీఓ 58 కింద వచ్చిన 26,092 దరఖాస్తులను విచారించనున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

అత్యధిక దరఖాస్తులు మేడ్చల్‌లోనే..

తెలంగాణలో అత్యధికంగా మేడ్చల్ –మల్కాజిగిరి



జిల్లాలోనే జీఓ 58,59 కింద దరఖాస్తులు 41,292 వచ్చాయి. దరఖాస్తుల విచారణలో భాగంగా ఇళ్ల పరిశీలన బృందాల్లో తప్పనిసరిగా డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్ ఉండేలా కలెక్టర్ అమయ్‌కుమార్ చర్యలు తీసుకున్నారు. క్షేత్రస్థాయి బృందం ఇంటి ఫొటో అప్‌లోడ్ చేయడంతో పాటు జీవో నిబంధనల ప్రకారం ఉన్నాయా? లేదా అని చెక్ చేసుకోవడం, సేకరించిన ఆధారాలను ప్రత్యేకంగా రూపొందించిన ×మొబైల్ యాప్*లో నమోదు చేసి, వాటిని కలెక్టర్ లాగిన్ సిపార్సు చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ దరఖాస్తులను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మరోమారు పరిశీలించిన తర్వాత ఆమోదం లేదా తిరస్కరించే అవకాశం ఉంటుంది.

సొమ్ము చెల్లించింది 3,600

మొదటి విడతలో(గతంలో) మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లాలో మొదటి విడతలో జీఓ 59 కింద 33,258 దరఖాస్తులు రాగా, ఇందులో 12,500 దరఖాస్తులు అర్హత సాధించాయి. అర్హత సాధించిన దరఖాస్తుదారులందరికీ సొమ్ము చెల్లించాలని రెవెన్యూ శాఖ వర్గాలు డిమాండ్ నోటీసులు జారీ చేయగా, ఇప్పటి వరకు 3,600 మంది దరఖాస్తుదారులు మాత్రమే మొత్తం సొమ్ము చెల్లించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మిగతా దరఖాస్తుదారులందరూ డిమాండ్ నోటీసులకు అనుగుణంగా సొమ్ము చెల్లించేలా.. జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. జీఓ 58 కింద మొదటి విడతలో 38,058 దరఖాస్తులు రాగా, వీటిని గతంలోనే 80 బృందాలు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి అర్హులైన వారి జాబితాను జిల్లా కలెక్టర్ లాగిన్‌కు సిఫార్సు చేయగా, తుది పరిశీలన కోసం ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తోంది.

మేడ్చల్ జిల్లాలో భారీగా తహసీల్దార్ల బదిలీలు

పోస్టింగ్ ఉత్తర్వులను జారీచేసిన కలెక్టర్ అమయ్ కుమార్

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాకు చెందిన పలువురు తహసీల్దార్లకు రిలీవింగ్, ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారిని వివిధ మండలాలకు అలాట్ చేస్తూ బుధవారం పోస్టింగ్ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ జారీ చేశారు.

ఇద్దరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రిలీవ్

మేడ్చల్ జిల్లాలో పనిచేస్తున్న తహసీల్దార్లను పరిపాలన ప్రాతిపదికన బదిలీ చేస్తూ కలెక్టర్ అమయ్‌కుమార్ రిలీవింగ్ ఉత్తర్వులను అందజేశారు. పదోన్నతిపై డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఘట్‌కేసర్‌లో తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎస్.వి జయలక్ష్మీ భద్రాచలం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా అలాగే, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న పి.పద్మప్రియ నిర్మల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.

జిల్లాకు బదిలీపై వచ్చిన తహసీల్దార్లు..

ఇతర జిల్లాల నుంచి పలువురు తహసీల్దార్లు మేడ్చల్ జిల్లాకు బదిలీపై రాగా, వారికి పోస్టింగ్ ఉత్తర్వులను కలెక్టర్ జారీ చేశారు. హైదరాబాద్ జిల్లాలో తహసీల్దార్లుగా పనిచేస్తున్న బి.శైలజను మేడ్చల్‌కు, ఎస్.ఎమ్.హసీనాను మేడిపల్లికి అలాట్ చేశారు. జనగామ్ తహసీల్దార్ ఎల్.పూల్‌సింగ్‌ను బాచుపల్లికి, నల్గొండ జిల్లాలోని తహసీల్దార్లు సైదులును కుత్బుల్లాపూర్‌కు, కృష్ణారెడ్డిని ఉప్పల్‌కు, రంగారెడ్డి జిల్లా తహసీల్దార్లు టి.సుచరితను దుండిగల్ గండిమైసమ్మ మండలానికి, అలాగే, ఎల్.రాంమోహన్‌ను మేడ్చల్ కలెక్టరేట్ ఏవోగా, వై.ఎస్ శ్రీనివాస్‌ను బాలానగర్‌కు, అశోక్ కుమార్‌ను కీసరకు, వికారాబాద్ జిల్లాకు చెందిన సుధాలింగాను అల్వాల్ మండలానికి, సంగారెడ్డి జిల్లాకు చెందిన జె.స్వామిని కూకట్‌పల్లికి, సంగారెడ్డి జిల్లాకు చెందిన ఎం.సుజాతను కాప్రాకు, మేడ్చల్ జిల్లాకు చెందిన జి.కృష్ణను ఘట్‌కేసర్ మండలానికి, ఎల్.వెంకటేశ్వరరావును కీసర రెవెన్యూ డివిజన్ డీఏవోగా బదిలీ చేస్తూ పోస్టింగ్ ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ జారీ చేశారు.

జిల్లా నుంచి బదిలీ అయిన తహసీల్దార్లు..

మేడ్చల్ జిల్లాలో తహసీల్దార్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఎం.మహిపాల్‌రెడ్డి జనగామ జిల్లాకు, తహసీల్దార్లు పి.సంజీవరావు, ఎం.ఎస్తేర్ అనిత, కె.నాగమణి, వై.గౌరీవత్సల, ఎస్.ఆర్.సరిత సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. తహసీల్దార్లు ఎం.సురేందర్, ఆర్.గోవర్ధన్, కె.గౌతమ్‌కుమార్ రంగారెడ్డి జిల్లాకు బదిలీ కాగా, తహసీల్దార్ డి.అహల్య హైదరాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. వీరందర్నీ రిలీవ్ చేస్తూ కలెక్టర్ అమయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

నాచారం డీపీఎస్‌లో హరితహారం



మొక్కలను నాటుతున్న ఎమ్మెల్యే సుబాష్‌రెడ్డి తదితరులు

మల్లాపూర్: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. బుధవారం నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో హరిత హారం కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే మానువుల మనుగడ సాధ్యమని తెలిపారు. డీపీఎస్‌కు హరితహారం అవార్డు, అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్ గ్రహీతగా నిలవడం అభినందనీయమన్నారు. విద్యార్థులచే హరితహారం ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల చైర్మన్ మల్కా కొమరయ్య, సీఓఓ మల్కా యశస్వి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, ఫారెస్ట్ ఆఫీసర్ సలేహా ఆఫ్రోస్, నాచారం సీఐ నందీశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సునీతారావు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సేవలు మరింత పటిష్టం



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

మల్లాపూర్: ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా అత్యవసర సేవలను రాష్ట్ర ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ సూర్యనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని కేటాయించిన 102 అమ్మఒడి, 108 అంబులెన్స్ వాహనాలను ప్రారంభించారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, వైద్యులు మాధవిరాణి, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు మంజూరు చేయాలి

కాప్రా: ఉపాధి అవకాశాలు, పెండింగ్‌లో ఉన్న బోధన రుసుములు, ఉపకార వేతనాలు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. కాప్రా సర్కిల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు చేపట్టిన ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థులు, ఏఐవైఎఫ్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా, పరీక్షలను నిర్వహించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సల్మాన్ బైగ, టి.సత్యప్రసాద్, రవి, ఇమ్రాన్, కరీం, గిరిబాబు, రఫీక్, భరత్, సంతోష్, ప్రమోద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా సర్కిల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ వరకు ఏఐవైఎఫ్ ర్యాలీ

ఆయుష్ హౌజ్ సర్జన్స్‌కు స్టైఫండ్ చెల్లించాలి



ధర్నాలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు

రామంతాపూర్: అల్లోపతి వైద్యులతో సమానంగా అయుష్ హౌజ్ సర్జన్స్‌కు స్టైఫండ్‌ను వెంటనే చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం రామంతాపూర్‌లో హోమియోపతి వైద్య కళాశాలలో హౌజ్ సర్జన్స్ ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలలుగా హోమియో హౌజ్ సర్జన్స్‌కు ప్రభుత్వం స్టైఫండ్ చెల్లించడం లేదని ఆయన పేర్కొన్నారు. గతంలో ఆయుష్ హౌజ్ సర్జన్స్ స్టైఫండ్‌ను పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంటనే ఆయుష్ హౌజ్ సర్జన్స్‌కు స్టైఫండ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, హోమియో హౌజ్ సర్జన్స్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు పాడయ్యాయి.. నిధులివ్వండి..



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్

మల్లాపూర్: వర్షాలకు పాడైన కాలనీలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌కు బుధవారం జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్‌శేఖర్ వినతి పత్రం అందజేశారు. భవానీనగర్, వీఎస్‌టీ కాలనీ, రాంరెడ్డినగర్, కార్తికేయనగర్, శాంతి గార్డెన్స్ రోడ్డు, శ్రీరాం నగర్, సీసీ రోడ్డు వేయాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

హబ్సిగూడ: పౌష్టికాహారంతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని కార్పొరేటర్ కక్కిరేని చేత నహరీష్ అన్నారు. హబ్సిగూడ డివిజన్ నవరంగ్‌గూడలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవానికి ఆమె హాజరై మాట్లాడారు. నవజాత శిశువులో రోగనిరోధక శక్తి వంటి ముఖ్యమైన ఔషధ ప్రయోజనాలను అంగన్‌వాడీలో పొందాలని, చిన్నారులకు తప్పనిసరిగా ఆరు నెలల పాటు తల్లిపాలు పట్టించాలన్నారు. సీడీపీవో స్వాతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటరమణ, బీజేపీ నాయకులు వెంకన్నగౌడ్, హన్మంతరావు, చెల్లోజు ఎల్లాచారి, శివగౌడ్, స్థానికులు కైసర్, అబ్బు, సలీమ్, అంగన్‌వాడీ టీచర్లు, తదతరులు పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవంలో కార్పొరేటర్ చేతన

మహంకాళి అమ్మవారి ఆలయానికి నిధులివ్వండి



హోంమంత్రి మహమూద్ అలీకి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేత మేకల రాముయాదవ్

గౌతంనగర్: మల్కాజిగిరిలోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయానికి అధిక నిధులు మంజూరు చేయాలని కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సలహా సూచనల మేరకు బుధవారం మల్కాజిగిరికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్ హోంమంత్రి మహమూద్ అలీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన తక్షణమే స్పందించి ఎండోమెంట్ కమిషనర్ అనీల్‌కుమార్‌కు నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు.

ఫలహారం బండి ఊరేగింపు



ఫలహార బండి ఊరేగింపులో ఎమ్మెల్యే, కార్పొరేటర్

మల్లాపూర్: మల్లాపూర్ నాగలక్ష్మీనగర్ నందీశ్వరాలయం నుంచి ఫలహారం బండి, తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పులు, కళాకారులు, పోతు రాజుల నృత్యాల నడుమ ఫలహారం బండి ఊరేగింపు వైభవంగా జరిగింది. బండి ఊరేగింపునకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, సీఐ నందీశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారిని ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో నిర్వాహకులు గడ్డమీది శ్రీహరిగౌడ్, పీజీ.సుదర్శన్, పీఆర్, నాగరాజు, స్థానిక నేతలు ఎస్వీ శివకుమార్, పీఆర్.ప్రవీణ్, నెమలి రవికుమార్, అనిల్, వాసుగౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వాన ప్రాముఖ్యతపై చిన్నారులకు అవగాహన



ఉప్పల్: వర్షం, ప్రాముఖ్యత తదితర అంశాలపై ఉప్పల్ బబుల్జ్ ప్రైమరీ పాఠశాలలో బుధవారం చిన్నారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వర్షం వల్ల కలిగే లాభాలు, తాగునీరు, అవసరాలకు ఎలా వినియోగించుకోవాలి తదితర అంశాలను ప్రిన్సిపల్ చందన శ్రీనివాస్ వివరించారు. అటవి సంపద, అభివృద్ధి తదితర అంశాలు తెలిపారు. ఆకట్టుకునే విధంగా ఫొటోలను తయారు చేయించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ సాయిహిల్స్ కాలనీలో జరుగుతున్న మిషన్ భగీరథ పైపులైన్ పనులను కార్పొరేటర్ దొంతిరి శంకర్‌రెడ్డి పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆయన సూచించారు. స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

మంత్రి మల్లారెడ్డి

బోడుప్పల్: ప్రజా సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్ ఎస్ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆయన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద పేదింటి ఆడపడుచులకు మంజూరైన 22 చెక్కులు, కార్మిక విభాగం ద్వారా లేబర్ లైసెన్స్ కలిగిన కుటుంబాల మహిళలకు 90 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అలాగే నగర పాలక సంస్థ నూతనంగా కొనుగోలు చేసిన 5 ట్రాక్టర్లను, 12వ డివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో బస్తీ దవాఖానాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో అన్నిరకాల మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం, అధికారులు, పాలకవర్గం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు వెల్లడించారు. త్వరితగతిన అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్ రెడ్డి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, లేబర్ డిపార్టుమెంట్ డైరెక్టర్ రాజిరెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



బస్తీ దవాఖానా ప్రారంభోత్సవంలో మంత్రి మల్లారెడ్డి తదితరులు

మల్కాజిగిరి ప్రజల శ్రేయస్సు కోసమే బీజేపీలోకి..

- భారతీయ జనతాపార్టీలో కార్యకర్తగా పనిచేస్తా
- ఆత్మీయ సమేళనంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఆకుల రాజేందర్

మల్కాజిగిరి: భారతీయ జనతాపార్టీ బలోపేతం, గెలుపునకు సామాన్య కార్యకర్తగా కృషి చేస్తానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ నేత ఆకుల రాజేందర్ స్పష్టం చేశారు. బుధవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని తన నివాసంలో ఆయన అభిమానులు, శ్రేయోబిలాషులు, మహిళా సోదరిమణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశానికి హాజరైన వందలాది మందిని ఉద్దేశించి ఆకుల రాజేందర్ మాట్లాడారు. మల్కాజిగిరి ప్రజల శ్రేయస్సు కోసం బీజేపీలో చేరినట్లు చెప్పారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలతో తనకు సుమారు 30 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. మల్కాజిగిరిలో స్థానికుడిగా ఉంటూ నియోజవర్గ ప్రజలకు ఆత్మీయ సంబంధాలు ఉన్నాయన్నారు. 2009 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేశానని గుర్తు చేశారు. తనకు వ్యక్తిగతంగా మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలతో వీడదీయరాని అనుబంధం ఉందని గుర్తు చేశారు. రానున్న రోజులలో భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలతో మమైకమై పార్టీ కార్యకర్తగా కృషి చేస్తానన్నారు. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి నడుస్తానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు.



మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఆకుల రాజేందర్‌ను సన్మానిస్తున్న నేతలు

జిహాదీ మూకలను ఎన్‌కౌంటర్ చేయాలి

మేడిపల్లి: భారత జాతీయ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న జిహాదీ మూకలను ఎన్‌కౌంటర్ చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. హర్యానా రాష్ట్రంలో హిందువుల శోభాయాత్రపై జరిగిన దాడిని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ దేశ వ్యాప్తంగా ఆదోళనకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగానే బుధవారం వరంగల్ జాతీయ రహదారిపై జిహాదీ మూకల దిష్టిబొమ్మను దహనం చేశారు. చనిపోయిన మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన దుండగులను ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు భానుప్రసాద్, ముక్తేశ్వర్‌రెడ్డి, రాఘవేందర్, సురేష్‌రెడ్డి, వెంకటేశ్వర రావు, చంద్రశేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ డిపో వద్ద జిహాదీ మూకల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

తల్లి ముగ్గురు పిల్లల అదృశ్యం

మల్కాజిగిరి: తల్లీ ముగ్గురు పిల్లలు అదృశ్యమైన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ మల్లయ్య వివరాల ప్రకారం.. మౌలాలి సాదుల్లానగర్‌కు చెందిన సాదిక్ ప్రైవేట్ ఉద్యోగి. అతడికి భార్య నసాబేగం(23) ఇద్దరు కూతురు సాదికబేగం(07), సాదియాబేగం(06), కుమారుడు ఎండీ హుసేన్(02) ఉన్నారు. ఈ నెల 1వ తేదీన ఉదయం ముగ్గురు పిల్లలతో కలిసి ఆసుపత్రికి వెళ్లి తిరిగి రాలేదు. ఈ ఘటనపై భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో..

మౌలాలి న్యూమారుతినగర్‌కు చెందిన వెంకటేశ్వరరావు(58) మెడికల్ షాప్ నిర్వహిస్తుంటాడు. గత నెల 31వ తేదీన విజయవాడకు చెందిన వెంకటేశ్వరరావు భార్య కనకదుర్గ వరలక్ష్మి భర్తతో ఫోన్‌లో మాట్లాడింది. ఈ నెల 1వ తేదీ తిరిగి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. తెలిసిన వారిని మెడికల్‌షాపు వద్దకు పంపించగా మూసి ఉందని తెలిపారు. 2వ తేదీ మల్కాజిగిరికి తిరిగి వచ్చిన కనుకదుర్గా ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



నసాబేగం (ఫైల్)



సాదికబేగం, సాదియాబేగం (ఫైల్)



ఎండీ హుసేన్ (ఫైల్)



వెంకటేశ్వరరావు (ఫైల్)